కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక

నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :177 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | బుధవారం 04-11-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

అర్హుల ఓట్లను తొలగిస్తే ఊరుకోం : ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, తెలంగాణలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాజకీయంగా చర్చ మొదలైంది. ఓటరు జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరుల ఓట్లను తొలగిస్తే సహించేది లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు SIR ప్రక్రియపై ఆయన ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. ఓటరు జాబితాల్లో అక్రమాలు, నకిలీ ఓట్లు, అనర్హుల పేర్లను తొలగించడం అవసరమే అయినప్పటికీ, ఆ ప్రక్రియలో నిజమైన ఓటర్లకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు వేసే అవకాశం ఉండాలని పేర్కొన్నారు. జాబితాల సవరణ పేరుతో ఎలాంటి కారణం లేకుండా పౌరుల పేర్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీయడమే అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



కారణాల వల్ల అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయిన సందర్భాల్లో వాటిని వెంటనే పునరుద్ధరించే సమర్థమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటరు జాబితాల ప్రక్షాళన పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, ఏ ఒక్క అర్హుడూ తన ఓటు హక్కును కోల్పోకూడదని స్పష్టం చేశారు. అర్హులైన పౌరుల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించడంతో తెలంగాణ రాజకీయాల్లో SIR అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

తొలగించిన ప్రతి ఓటుకు కారణం చెప్పాలి..

ఓటరు జాబితాల నుంచి ఏదైనా పేరు తొలగించినప్పుడు అందుకు గల కారణాలను సంబంధిత వ్యక్తికి తప్పనిసరిగా తెలియజేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అంతేకాకుండా, పేరు తొలగింపుపై సంబంధిత పౌరుడికి ముందస్తు సమాచారం అందించి, తన వాదనను వినిపించుకునేందుకు తగిన అవకాశం కల్పించాలని కోరారు. అధికారుల పొరపాట్లు లేదా సాంకేతిక

నిరసనలతో వ్యాపారులకు నష్టం వద్దు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, ఢిల్లీలో జరుగుతున్న నిరసనలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు వ్యాపార సంఘాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆందోళన నిర్వాహకులను కూడా కేసులో ప్రతివాదులుగా చేర్చాలని వ్యాపార సంఘాలకు సూచించింది. సమాజంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉంటుందని, నిరసన తెలిపే హక్కు ఏ ఒక్క వర్గానికో, వ్యక్తికో పరిమితం కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే నిరసనల పేరుతో బహిరంగ ప్రదేశాలను నిరవధికంగా ఆక్రమించలేరని, ఇతరుల ఇబ్బందులు, ఆవేదనలను కూడా గుర్తించాలని సూచించింది. సమస్యలపై గళమెత్తడం ప్రజల హక్కు అయినప్పటికీ, నిరసనల వల్ల ఇతరులకు ఇబ్బందులు కలగకూడదని ధర్మాసనం అభిప్రాయపడింది. ముఖ్యంగా పండుగల సమయంలో ఆందోళనల కారణంగా వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. నిరసన హక్కుతో పాటు ఇతరుల జీవనోపాధి, వ్యాపార ప్రయోజనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది.

ఖాళీ కుర్చీలను మార్ఫింగ్ తో కవర్ చేసుకుంటున్నారు

హైదరాబాద్:పది లక్షల మందితో దండయాత్ర అని బిల్డప్ ఇచ్చి.. రాంలీలా మైదానంలో 30 వేల మందిని కూడా పోగుచేయలేక ఖాళీ కుర్చీలను మార్ఫింగులతో కవర్ చేసుకుంటున్నారని బిజెపి నేత – ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యేచింతల రామచంద్రారెడ్డి విమర్శించారు.ఇటీవల కర్ణాటక, బిహార్ వంటి రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్లతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే చిత్తుగా ఓడిపోయిన

ఢిల్లీ హోటల్‌లో గొడవపై స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహా



న్యూఢిల్లీ, ఢిల్లీ హోటల్‌లో గొడవపై మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 50 ఏళ్లుగా తనది ఒకటే పార్టీ, ఒకటే నియోజకవర్గం అని అన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు కొత్త కాదని చెప్పారు. లోపల జరిగేది ఒకటని, బయట జరిగే ప్రచారం ఒకటని వ్యాఖ్యానించారు. పదవులు శాశ్వతం కాదని నమ్మకమే శాశ్వతం అని అన్నారు. రాజకీయాల్లో నమ్మకం ముఖ్యమని, కానీ నమ్మకంతో నడిచే రాజకీయాలు ముగిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని వ్యాఖ్యానించారు.ఇదిలా ఉంటే సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఢిల్లీలో నిరసన సభ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ సభకు తెలంగాణ నుండి మంత్రులు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అందులో దామోదర రాజనర్సింహా బస చేసిన ఓ హోటల్‌లో తన జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యేతో గొడవ పడ్డారని ప్రచారం జరుగుతోంది.

రాహుల్ జుగుప్సాకరమైన వ్యక్తి.. విదేశీ సాయం వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు

న్యూఢిల్లీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. విదేశీ సాయంతోనే ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో కొనసాగుతున్నారని రాహుల్ ఎక్స్‌లో ఆరోపించిన విషయం తెలిసిందే. బీజేపీ ఆర్థిక వ్యవస్థను విదేశీయులే నియంత్రిస్తున్నారని ఆయన ట్వీట్ చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీ ఒక అసహ్యకరమైన, జుగుప్సాకరమైన వ్యక్తి అని ఆయన విమర్శించారు. రాహుల్ నిరాధార, పేలవ ఆరోపణలు చేసి చివరకు నవ్వులపాలవుతారని, అది ఆయనకు అలవాటేనని కేశవన్ ట్వీట్ చేశారు. వాస్తవానికి 2023 మార్చిలో యూకేలో భారత ప్రజాస్వామ్యం గురించి రాహుల్ దిగజారి మాట్లాడారని విమర్శించారు. దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం కోరింది రాహులేనని మండిపడ్డారు.నాడు రాహుల్ మాట్లాడిన వీడియోను ఆయన షేర్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఫోరం ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ద ఏషియా పసిఫిక్‌తో సంబంధాలు ఉన్నాయని, అంతేకాకుండా జార్జ్



సోరోస్ ఫౌండేషన్ నుంచి కాంగ్రెస్‌కు నిధులు కూడా అందాయని ఆయన ఆరోపించారు. అలాగే రాహుల్ విదేశీ పర్యటనలపైనా ఆయన విమర్శలు చేశారు. 'రాహుల్ ఎందుకు రహస్యంగా విదేశీ పర్యటనలకు వెళ్తారు? విదేశాల్లో వ్యక్తులను ఆయన ఎందుకు రహస్యంగా కలుస్తారు? అసలు ఆయన అజెండా ఏమిటి?' అని కేశవన్ ప్రశ్నించారు.

తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలి..

కొత్తగూడెం, ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావిత ప్రాంతాలకు వెంటనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఎకరాకు వేలల్లో పరిహారం ఇవ్వాలి...

ఎండిపోయిన పంటలకు, బీడు భూములకు ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలని కూనంనేని కోరారు. వరి పంటకు ఎకరాకు రూ. 30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పత్తి, మిర్చి తదితర పంటలకు ఎకరాకు రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని సూచించారు. పంటలు సాగు చేసినప్పటికీ నీటి కొరత కారణంగా దిగుబడి రాక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

కూలీలకు రూ. 10 వేల కరువు భత్యం...

వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కూలీల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు. వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయిన కూలీలకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున కరువు భత్యం అందించాలని కోరారు. రేషన్ బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. కరువు పరిస్థితుల్లో పేద



కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ ఎంతో అవసరమని పేర్కొన్నారు.

రూ. 25 వేల కోట్ల సహాయ నిధి ప్రకటించాలి...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు సమస్యపై దృష్టి సారించకుండా ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటున్నాయని కూనంనేని విమర్శించారు. రైతులు పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణకు రూ. 25 వేల కోట్ల కరువు సహాయ నిధిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు, జిల్లా నాయకులు దొండపాటి రమేష్, ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో జిహెచ్ఎంసి అధికారి.. ఉప్పల్ టు సూర్యాపేట సోదాలు!

హైదరాబాద్,గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) అసిస్టెంట్ డైరెక్టర్ నల్లబోతు యాదగిరి రావుపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు దృష్టి సారించారు. ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణల నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆయనకు సంబంధించిన ఉప్పల్ హైకోర్టు కాలనీ ఇతర ప్రాంతాల్లో గల నివాసాలలో ఏకకాలంలో విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఉప్పల్‌లోని హైకోర్టు కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ నల్లబోతు యాదగిరి రావు ఇంటితో పాటు సూర్యాపేట లోని ఆయన నివాసం, ఇతర ప్రాంతాల్లోఎసిబి బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఎసిబి డీఎస్పీ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు ఈ సోదాలు చేపట్టారు.యాదగిరి రావుకు సంబంధించిన స్థిర, చరాస్తులు, బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర పెట్టుబడుల వివరాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆదాయ వనరులకు, గుర్తించిన ఆస్తులకు మధ్య ఉన్న వ్యత్యాసాలను లెక్కించే పనిలో ఏసీబీ అధికారులు నిమగ్నమయ్యారు. యాదగిరి రావుపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తాజా ఎసిబి సోదాలు ఉప్పల్ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారాయి. సోదాలు



పూర్తయిన అనంతరం స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఆస్తుల వివరాలు, తదుపరి చర్యలపై ఎసిబి అధికారులు వెల్లడించే అవకాశం ఉంది. ఉప్పల్ హైకోర్టు కాలనీలోని నివాసం కేంద్రంగా ఎసిబి సోదాలు జరగడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.

కూసుమంచిలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులు తనిఖీ చేసిన మంత్రి..



కూసుమంచి: సంక్షేమ కార్యక్రమాలతో పాటు వైద్య, విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం గంగబండ తండా వద్ద రూ. 45.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒకటో బ్లాక్ స్లాబ్ సెంట్రింగ్, స్టీల్ ఫ్యాబ్రికేషన్ పనులు జరుపుతున్నట్లు, రెండో బ్లాక్ స్లాబ్ వేసినట్లు అధికారులు తెలిపారు. రెండో బ్లాక్ కాంక్రీట్ పనులు జరుగుతున్నట్లు మంత్రికి వివరించారు. నాణ్యతతో, నిర్దీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవాళ్ల పిల్లలకు కూడా ఉన్నతమైన విద్యను అందించడంతో పాటు, పేదవాడికి రోగమొస్తే నయం చేసుకునే ఆర్థిక స్థోమత లేని పరిస్థితుల్లో రోద్దున పడకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో అవసరమైన ప్రతి చోట 100 పడకల ఆసుపత్రులతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ, ఆసుపత్రుల రిక్వైర్మెంట్ బట్టి డాక్టర్లు కూడా కేటాయిస్తున్నామని తెలిపారు. గతంలో పేదవాడికి జబ్బు చేస్తే "అయ్యో.. ఇంత పెద్ద జబ్బు చేసింది, వైద్యం చేయించుకోవడానికి నా దగ్గర డబ్బు ఏముంది, నాకు చావే గతి" అనే రోజులు ఉండేవని, కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి పూర్తి భద్రత, భరోసా కల్పిస్తున్నామని మంత్రి అన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం తీసుకునే వారికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ధనికులకు ఏ రకమైన వసతులు అందుబాటులో ఉన్నాయో, అదే విధంగా పేదవాళ్లకు కూడా వైద్య, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో సైతం వైద్య రంగానికి కావలసిన పూర్తి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.మంత్రి పర్యటన సందర్భంగా డీసీహెచ్ఎస్ డా.రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, వైద్య శాఖ ఈఈ టీ.ఉమామహేశ్వర రావు, కూసుమంచి తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భిమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిపిలు బానోత్ శ్రీనివాస్, జూకూరి గోపాలరావు, జొన్నలగడ్డ రవి, మాదాసు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ,ఫారెస్ట్ భూములపై కీలక నిర్ణయం..

హైదరాబాద్, రెవెన్యూ, అటవీ (ఫారెస్ట్) భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు ,సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

జాయింట్ సర్వేతో వివాదాలకు స్వస్తి!

రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టాలని , ఈ సర్వేలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సహాయంతో నిర్వహించి భూములకు స్పష్టమైన సరిహద్దులను గుర్తించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీ భూములు ఉన్నాయని, కొన్ని దశాబ్దాలుగా రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య సరిహద్దు వివాదాలు కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని జాయింట్ సర్వే తో శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు.

మంత్రి పొంగులేటి సంచలన ఆదేశాలు!

క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి, రికార్డులు, మ్యాపులు, సర్వే వివరాలను సమగ్రంగా సరిపోల్చి వివాదాలకు తావులేకుండా స్పష్టమైన హద్దులను నిర్ధారించాలన్నారు.



సంపాదకీయం

బుధవారం 04-11-2026

ఆందోళనలు అనవసరం... ఇంధన భద్రతకు బలం

ఏదైనా భారీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు చేపట్టినప్పుడు, దానివల్ల ప్రజల జీవితాలు, జీవనోపాధులు, పర్యావరణంపై పడే ప్రభావంపై తర్జనభర్జనలు జరగడం సర్వసాధారణం. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా చింతలపూడి, రేచర్ల బ్లాక్‌లలో ప్రతిపాదించిన భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్(యూసీజీ) ప్రాజెక్టు విషయంలోనూ అటువంటి చర్చే జరుగుతోంది. భూగర్భ జలాల భద్రత, ఉపరితల స్థిరత్వం, ప్రాజెక్టులో చట్టబద్ధమైన పారదర్శకత లపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. కానీ, ఇక్కడ భయసందేహాలకు ఎటువంటి శాస్త్రీయ ఆధారమూ లేదు. ఇంతకుముందు, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఝార్ఖండ్‌లోని కస్తా పశ్చిమ బ్లాక్‌లో చేపట్టిన యూసీజీ పైలట్ ప్రాజెక్టు విజయవంతం కావడం– ఏపీ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేయడంతో పాటు స్థానిక ఆందోళనలను పటాపంచలు చేస్తోంది.'కేంద్ర బొగ్గుశాఖకు చెందిన 'నేషనల్ కోల్ గ్యాసిఫికేషన్ మిషన్' కింద ఝార్ఖండ్‌లోని కస్తా పశ్చిమ బ్లాక్‌లో బొగ్గును భూగర్భంలోనే గ్యాస్‌గా మార్చే ప్రాజెక్టును విజయవంతంగా చేపట్టారు. పరిశోధన–అభివృద్ధి మండలి అందించిన రూ. 23.10 కోట్ల నిధులతో 'కోల్ ఇండియా' చేపట్టిన ఈ ప్రాజెక్టు విజయవంతమైంది. ఈసీఎల్, సీఎంపీడీఐ వంటి సంస్థలు, కెనడాకు చెందిన ఎర్గో ఎక్సర్జీ టెక్నాలజీస్ పాలుపంచుకున్న ఈ ప్రాజెక్టు.. భారతదేశ సాంకేతిక సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. 10–12 చదరపు కిలోమీటర్ల బ్లాక్‌లో 25–30 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని చేపట్టారు. అక్కడ భూగర్భంలో, 200–450 మీటర్ల లోతులో సుమారు 88కోట్ల టన్నుల మేర బొగ్గు నిల్వలు ఉన్నాయి. వాటిని గ్యాస్‌గా మార్చి ఉపరితలానికి తీసుకురావడమే కస్తా ప్రాజెక్టు లక్ష్యం. నిరుడు మే నెలలో మొదటి దశ కింద ప్రాంతీయ సర్వే, కోర్ శాంప్లింగ్, భూగర్భ జలనిల్వల (హైడ్రోజియోలాజికల్) మోడలింగ్‌ను పూర్తిచేశారు. జూన్ 2025లో ప్రారంభమైన రెండో దశలో, కేంద్ర బొగ్గుశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో డైరెక్షనల్ ఇంజెక్షన్/ప్రొడక్షన్ డ్రిల్లింగ్, ఉపరితల పైపింగ్, రియల్–టైమ్ సబ్–సర్ఫేస్ టెలిమెట్రీ పనులను వేగవంతం చేశారు.

పొలాలు వందశాతం సురక్షితం...

కస్తా భూగర్భంలోని బొగ్గులో బూడిద శాతం చాలాఎక్కువగా... 30–42 శాతం ఉంటుంది. అక్కడ తవ్వితీసిన భూగర్భ నమూనాల విశ్లేషణలు– నియంత్రిత థర్మోకెమికల్ గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు పొరలు మూసుకుపోకుండా, బూడిద పేరుకుపోకుండా పరిశుభ్రమైన సింథసిస్ గ్యాస్(సిన్‌గ్యాస్)ను ఉత్పత్తి చేయవచ్చని నిర్ధారించాయి. గ్యాసిఫికేషన్ వల్ల భూగర్భ జలాలు కేవలం అంతర్గత పీడన కుహరం(తొర) లోనికి మాత్రమే ప్రవహిస్తాయి. దీనివల్ల ఫినాల్స్ లేదా ఆర్గానిక్ ఉపఉత్పత్తులు ఉపరితలంలోని వ్యవసాయ బోరు బావుల్లోకి ప్రసరించే అవకాశం ఉండదు. బొగ్గు పొర పైన ఉన్న దట్టమైన ఇసుక రాయి ఉపరితలానికి స్థిరత్వాన్ని అందిస్తూ భూమి కుంగిపోకుండా చూస్తుందని కోర్ విశ్లేషణ నిరూపించింది. కాబట్టి, ప్రజల భూములు, పొలాలు సురక్షితంగానే ఉంటాయి. యూసీజీలో భాగంగా ఉపరితలంపై చిన్నపాటి బావులను తవ్వి, వాటి ద్వారా భూగర్భంలో వందల మీటర్ల లోతులో ఉన్న పరిశుభ్రమైన సిన్‌గ్యాస్‌ను మాత్రమే సేకరిస్తారు. కాబట్టి, ఇది సాంప్రదాయ ఓపెన్–కాస్ట్ మైనింగ్ మాదిరిగా పంట చేలను నాశనం చేయదు, భూసారాన్ని తొలగించదు, పంటలకు ఇబ్బంది కలిగించదు. ఉపరితల భూమిలో 90శాతం కంటే ఎక్కువ భాగం చెక్కుచెదరకుండానే ఉంటుంది. స్వచ్ఛంద ద్వివిధ భూవినియోగ లీజు ఒప్పందాల ద్వారా, స్థానిక రైతులు తమ వ్యవసాయ పనులను కొనసాగించవచ్చు.అయితే, ప్రతిపాదిత ఏపీ ప్రాజెక్టు విషయంలో అంతర్జాతీయ వైఫల్యాలను తప్పుగా ఉట్టంకిస్తుండటాన్ని ఇక్కడ గమనించాలి. ఆస్ట్రేలియాలోని చిన్చిల్లాలో 'లింక్ ఎనర్జీ ప్రాజెక్ట్' వంటివి లోతులేని ప్రాంతాల్లో చేపట్టడం వల్ల విఫలమయ్యాయి. వాటితో పోల్చడం వల్లే ఇక్కడ ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చిన్చిల్లాలో 150 మీటర్లకన్నా తక్కువ లోతులో, పలుచని రాతి పొరలు ఉన్నచోట కోల్ గ్యాసిఫికేషన్‌కు ప్రయత్నించడం వైఫల్యానికి దారితీసింది. కానీ, ఏపీ ప్రాజెక్ట్ ప్రాంతంలో బొగ్గు పొరలు 600–1000 మీటర్లకు పైగా లోతులో ఉన్నాయి. బొగ్గు నిక్షేపాలు సుమారు 400 మీటర్ల మందంలో దట్టమైన రాతి పొర కింద ఉన్నాయి. అంతటి లోతులోని భూగర్భ ద్రవాలు ఉపరితల తాగునీటి పొరల్లో కలవడం అసాధ్యం. పైలట్ ప్రాజెక్టు విజయం తర్వాత యూరియా, పెట్రో రసాయనాలు, మెథనాల్, హరిత హైడ్రోజన్ హబ్‌లకు కోట్ల విలువైన ముడిసరకు లభిస్తుంది. ఇది మొత్తం సమగ్ర ఆస్తి విలువను దాదాపు రెండు రెట్లు పెంచుతుంది. తద్వారా వెచ్చించే ప్రతి రూపాయికి రూ. 1.80– రూ. 2.10 విలువైన ఆస్తులు ఏర్పడతాయి. రాయల్టీలు, మైనింగ్ నిధుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గణనీయమైన మొత్తంలో ప్రత్యక్ష ఆదాయం లభిస్తుంది. దీనివల్ల వార్షిక ప్రాంతీయ తలసరి రాబడి ప్రస్తుత స్థాయి నుంచి రెండింతలు, అంతకుపైగా పెరిగే అవకాశాలున్నాయి. గ్రామీణ సంక్షేమం కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద, జీవితకాల పర్యావరణ పరిరక్షణ నిమిత్తం నిధులు కేటాయించడమూ తప్పనిసరి అవుతుంది.

స్థానిక యువతకు అవకాశాలు...

ప్రతిపాదిత భూగర్భ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టు(యూసీజీ) స్థానిక కుటుంబాలకు ఆర్థిక సాధికారతను అందిస్తుంది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 3,500 నుంచి 5,000 ఉద్యోగాలు, పూర్తి వాణిజ్య కార్యకలాపాల సమయంలో మరో 3వేల నుంచి 5వేల వరకు శాశ్వత ఉన్నత– సాంకేతిక ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. స్థానికంగా నైపుణ్యాభివృద్ధి అకాడమీలు ఏర్పడి యువతకు ప్రత్యేక శిక్షణను అందిస్తాయి. వార్షికంగా రూ. 200 కోట్ల వరకు వేతనాల రూపంలో అందుతాయి. దీనివల్ల యువత ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. పరికరాల రవాణా, సరఫరా గొలుసు, గృహనిర్మాణం, రిటైల్ రంగాల్లో 20వేల నుంచి 35వేల పరోక్ష ఉపాధి అవకాశాలూ అందివస్తాయి. గ్రామీణ సూక్ష్మ ఆర్థిక వ్యవస్థలోకి ఏటా రూ. 15కోట్ల నుంచి రూ. 25కోట్లు వచ్చి చేరతాయి. చింతలపూడి, రేచర్ల బ్లాకుల్లోని లోతైన బొగ్గు నిల్వలను వినియోగంలోకి తేవడం వల్ల ప్రాంతీయ సామాజిక–ఆర్థిక పరిస్థితులు రూపాంతరం చెందుతాయి.విజయవంతమైన కస్తా జాతీయ పైలట్ ప్రాజెక్టుతో ఏలూరు ప్రాజెక్టును పోల్చిచూడటం ద్వారా అనవసర భయాలు, అనుమానాలను తొలగించుకోవచ్చు. స్థానికులు తమ భూమి, నీటి వనరులను సంరక్షించుకుంటూనే ప్రాంతీయ సమృద్ధిని అందించే పరిశుభ్రమైన ఇంధన పరివర్తనను ధైర్యంగా స్వీకరించవచ్చు.

బాల ఉన్మాదులను.. దారిలో పెట్టేది ఎవరు?



అనంతపురం, పాఠశాల అంటే.. చదువులకు చిరునామా.. పిల్లల మాటలు.. ఆటలు.. పాటలు వంటి వాటితో విలసిల్లే పవిత్రమైన ప్రాంతం. అటువంటి పాఠశాలలు దారుణాలకు కేంద్రమవుతున్నాయి. విద్యార్థులు చదువుకోవాల్సిన చోట నెత్తుటి మరకలు కనిపిస్తున్నాయి. అమాయకమైన పిల్లలపై తోటి విద్యార్థులు దారుణమైన దాడులకు దిగుతుండడం కలవరపాటుకు గురిచేస్తోంది. హర్యానా రాష్ట్రంలో పంచకుల ప్రాంతంలో తాజాగా జరిగిన ఘటన మన విద్యా వ్యవస్థలో ఉన్న లోపాన్ని.. పిల్లల ఆలోచన తీరును ఎత్తిచూపుతోంది.హర్యానా రాష్ట్రంలోని పంచకుల ప్రాంతంలో సెక్టార్ 20 లో సంస్కృతి మోడల్ స్కూల్ ఉంది. ఈ పాఠశాలలో జరిగిన సంఘటన(గ్రహ్మంతికి గురిచేస్తుంది. ఇక్కడ కేజీ చదువుతున్న ఒక చిన్నారిపై.. ఇదే పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఒక బాలుడు ఇటుకరాలతో దారుణంగా దాడి చేశాడు. బాలుడు చేసిన దాడుల వల్ల ఆ పాప స్పృహ కోల్పోయింది. ఆ పాపను ప్రస్తుతం ఒక ఆసుపత్రికి తరలించారు. అతడు చేసిన దాటికి సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాల ద్వారా బయటికి రావడంతో.. వాస్తవం ఏంటనేది తేలింది.ఇక రాప్తాడులో పదవ తరగతి చదివే విద్యార్థిని మీద.. ఒక యువకుడు తరగతి గదిలో అందరూ చూస్తుండగానే రంపం తో దాడి చేశాడు. ఈ దాడిలో ఆ బాలిక చెయ్యి తెగిపోయింది. ముఖం మీద తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆ బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ప్రేమకు నిరాకరించడం వ ల్లే అతడు ఈ స్థాయిలో దారికి పాల్పడినట్లు తెలుస్తోంది.ఇక నల్గొండ జిల్లాలో స్కూల్ ప్రిన్సిపాల్ ను అదే పాఠశాలలో చదివే విద్యార్థులు అత్యంత దారుణంగా చంపేశారు. ఆమె దగ్గర ఉన్న డబ్బులను దొంగిలించారు. ఈ ఘటన తెలంగాణ రాష్ట్రంలో నంచలనం కలిగించింది.వాస్తవానికి చిన్న పిల్లలు ఇలా మారిపోవడానికి కారణాలు అనేకం ఉన్నాయి అంటున్నారు సైకాలజిస్టులు. ఈ విపరీత ధోరణికి అడ్డుగడ్డ వేయాలంటే పోలీసు కేసులు మాత్రమే సరిపోవని చెబుతున్నారు. తల్లిదండ్రులు.. పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు ఉమ్మడిగా బాధ్యత తీసుకోవాలని చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ప్రతిరోజు సమయం కేటాయించాలని.. వారితో మాట్లాడాలని.. వారి మాట తీరును పరిశీలించాలని.. పాఠశాలలో వారికి ఎదురైనా అనుభవాలు.. స్నేహితుల గురించి తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పిల్లలకు మొబైల్ ఫోన్ ఇచ్చేటప్పుడు.. వారు చూస్తున్న కంటెంట్.. ఆడుతున్న గేమ్ లపై నిరంతరం పర్యవేక్షించాలని చెబుతున్నారు. హింసాత్మకమైన ఆటలకు దూరంగా ఉండే విధంగా చేయాలని. ఇంట్లో ఏమాత్రం గొడవలు లేకుండా ప్రశాంతమైన వాతావరణం అందించాలని.. కోపాన్ని కాకుండా.. ప్రేమతో వారిని దగ్గర తీసుకోవాలని చెబుతున్నారు.. పాఠశాలల్లో కూడా సైకాలజిస్టులను నియమించుకోవాలని.. వారితో ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ అందించాలని మనస్తత్వ నిపుణులు చెబుతున్నారు. మార్కులు.. ర్యాంకులు కాకుండా.. మానవీయకోణం.. ఇతరులను గౌరవించడం.. తోటి వారి మీద దయ కలిగి ఉండే వాటి లక్షణాలను పెంపొందించాలని సూచిస్తున్నారు.

హేమంత్ ఎన్ కౌంటర్

అనంతపురం జిల్లా రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే బాలిక మీద హేమంత్ అనే దుర్మార్గుడు తరగతి గదిలో చెట్లు కోసే రంపం తో దాడి చేశాడు. ఈ ఘటనలో ఆ బాలిక తీవ్రంగా గాయపడింది. అతడు రంపంతో కోయడంతో ఒక చేయి విరిగింది. ముఖం మీద.. అనేక ప్రాంతాలలో తీవ్రంగా గాయాలయ్యాయి. రక్త స్రావం కూడా అధికంగా జరిగింది.మొదట్లో స్థానికంగా చికిత్స అందించినప్పటికీ.. అత్యవసర వైద్యం అందించాల్సి రావడంతో ఆ బాలికను బెంగళూరు తరలించారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి మణి పాల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు దాదాపు 12 గంటల పాటు శ్రమించి ఆమెకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్యులతో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏప్పటికప్పుడు మాట్లాడారు. బాలికకు అందుతున్న వైద్యం గురించి సంప్రదింపులు జరిపారు. ఆదివారం మధ్యాహ్నం బాధిత బాలికను నారా లోకేష్ పరామర్శించారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ దారుణానికి పాల్పడిన హేమంత్ శనివారమే పోలీసులకు చిక్కాడని వార్తలు వచ్చాయి. అయితే ఆదివారం సాయంత్రం దాటిన తర్వాత ఆ దుర్మార్గుడికి సంబంధించిన వార్తలు మీడియాలో విస్తృతంగా సర్కులేట్ అయ్యాయి. హేమంత్ ఆత్మకూరు అటవీ ప్రాంతంలో ఉన్నాడని.. పోలీసులు అతడిని పట్టుకునే క్రమంలో ఎదురు తిరిగాడని.. ఈ నేపథ్యంలో పోలీసులు అతని మీద కాల్పులు జరిపారని తెలుస్తోంది. దాదాపు 6 రౌండ్ల పాటు అతని మీద కాల్పులు జరిపారని సమాచారం. పోలీసుల కాల్పుల వల్ల హేమంత్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించారని ప్రచారం జరుగుతోంది.ఈ ఘటన జరిగిన తర్వాత హేమంత్ ను ఎన్కౌంటర్ చేయాలని ప్రజల నుంచి డిమాండ్లు వ్యక్తం అయ్యాయి. నిన్న ఘటన జరిగిన దగ్గర నుంచి ఇవాల్టి వరకు కూడా సోషల్ మీడియాలో ఇదే చర్చ నడుస్తోంది. అటువంటి వ్యక్తులకు బతికే అవకాశం లేదని.. సమాజంలో మృగాల కంటే హీనంగా వ్యవహరిస్తున్న హేమంత్ లాంటి వ్యక్తులు బతకకూడదని.. సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేశారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఫోకస్ మొత్తం ఆ బాలికను ప్రాణాపాయం నుంచి బయటికి తీసుకొచ్చే దానిమీద మాత్రమే ఉంది. అయితే పోలీసు వ్యవస్థ హేమంత్ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చిందని తెలుస్తోంది.

బీఆర్ఎస్ ప్రాజెక్టుల పర్యటన ఎప్పుడు?..

హైదరాబాద్,సాగునీటి ప్రాజెక్టులే అస్త్రంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని భావిస్తున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధిష్ఠానం కార్యాచరణపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రాజెక్టులను సందర్శించి, క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రజలకు వివరించాలన్న ఆలోచన పార్టీ వర్గాల్లో చర్చకు వచ్చినా.. ఆ దిశగా పూర్తిస్థాయి కార్యాచరణ ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగితేనే ఈ కార్యక్రమానికి రాజకీయంగా బలం చేకూరుతుందని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, ప్రాజెక్టుల పరిధిలో సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఇదే సరైన సమయమని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి..

ప్రకటనకు.. కార్యాచరణకు మధ్య జాప్యం

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది. గతంలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి, నీటి వినియోగం, ఆయకట్టుకు అందుతున్న సాగునీరు వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచవచ్చన్నది పార్టీ నేతల ఆలోచనగా కనిపిస్తోంది. అయితే, ఈ కార్యక్రమాన్ని ఏ ప్రాంతం నుంచి ప్రారంభించాలి? ఏయే ప్రాజెక్టులను సందర్శించాలి? పార్టీ అధినేతతో పాటు ఎవరెవరు పాల్గొనాలి? రైతులతో ఎక్కడ సమావేశాలు నిర్వహించాలి? అనే అంశాలపై స్పష్టమైన షెడ్యూల్ కోసం కేడర్ ఎదురుచూస్తోంది. అధిష్ఠానం నుంచి ప్రకటన వెలువడిన తర్వాత రోజులు గడుస్తున్నా, క్షేత్రస్థాయిలో కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందన్న ప్రశ్నకు సమాధానం కోసం పార్టీ వర్గాలు వేచిచూస్తున్నాయి. రాజకీయంగా ప్రాధాన్యం ఉన్న ఈ అంశంపై ఆలస్యం జరిగితే ప్రజల్లోకి వెళ్లే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని కొందరు నేతలు భావిస్తున్నారు. ప్రకటనలకే పరిమితం కాకుండా కార్యాచరణకు దిగితేనే పార్టీ ఉద్దేశం ప్రజల్లోకి బలంగా వెళ్తుందని చెబుతున్నారు.

ఇదే సరైన సమయమంటున్న నేతలు

ప్రాజెక్టుల సందర్శనకు ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు భావిస్తున్నారు. సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో పర్యటించడం, రైతులతో ముఖాముఖి మాట్లాడటం, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించడం ద్వారా ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించవచ్చని అంటున్నారు. కేవలం రాజకీయ విమర్శలతో కాకుండా.. ఎక్కడ నీరు అందుతోంది? ఎక్కడ అందడం లేదు? ఏ పనులు పెండింగ్‌లో ఉన్నాయి? రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులేమిటి? వంటి అంశాలను ఆధారాలతో ప్రజల ముందుంచితే ఉద్యమానికి విశ్వసనీయత పెరుగుతుందని సూచిస్తున్నారు. ప్రాజెక్టుల వద్దకు వెళ్లి పరిస్థితులను పరిశీలించడం వల్ల పార్టీ నేతలకు వాస్తవ పరిస్థితులపై అవగాహన పెరగడంతోపాటు, స్థానిక సమస్యలను రాష్ట్రస్థాయి చర్చగా మార్చే అవకాశం ఉంటుందని విశ్లేషిస్తున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలను రైతుల సమస్యల పరిష్కారానికి ఒత్తిడి తీసుకొచ్చే వేదికగా మలచుకోవచ్చని భావిస్తున్నారు.అయితే మహబూబ్నగర్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. కేటీఆర్ సైతం రెండు నెలల క్రితం మేడిగడ్డను సందర్శించారు. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో మైలేజీ రాలేదని పార్టీలో నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎండుతున్న పంటలు.. రైతుల్లో ఆందోళన

సాగునీటి సమస్య రాజకీయ కార్యాచరణకే పరిమితం కాకుండా రైతుల జీవనాధారంతో ముడిపడి ఉంది. ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గడం, ఆశించిన మేరకు సాగునీరు అందకపోవడం వంటి సమస్యలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో, నీటి విడుదల, పంపిణీ, ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్ష నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ చేపట్టే పర్యటనలు రైతుల సమస్యలకు ఎంతవరకు పరిష్కార మార్గం చూపుతాయన్నది కీలకం. ప్రాజెక్టుల వద్దకు వెళ్లి ఫొటోలు దిగడం, ప్రకటనలు చేయడం వరకే పరిమితమైతే ఆశించిన ప్రయోజనం ఉండదని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ప్రభావిత గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి, వారి ఇబ్బందులను నమోదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తీసుకురావాలని సూచిస్తున్నారు.



కేసీఆర్ వస్తేనే ఊపు!

బీఆర్ఎస్ ప్రాజెక్టుల పర్యటనలకు కేసీఆర్ నాయకత్వం వహిస్తారా? అన్నది ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఉద్యమ సమయంలో సాగునీరు, నీటి హక్కుల అంశాలకు ఉన్న రాజకీయ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే.. కేసీఆర్ స్వయంగా ప్రజాక్షేత్రంలోకి రావడం పార్టీకి కలిసివస్తుందని నాయకులు భావిస్తున్నారు. ఆయన పర్యటనలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరగడంతోపాటు, రైతులు, స్థానిక ప్రజలను పెద్దఎత్తున సమీకరించేందుకు అవకాశం ఉంటుందని అంటున్నారు.ప్రాజెక్టులపై సాంకేతిక వివరాలు, నీటి లభ్యత, ఆయకట్టు పరిస్థితులు, పెండింగ్ పనులు వంటి అంశాలతో సమగ్ర కార్యాచరణ రూపొందిస్తే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టవచ్చని కొందరు నేతల అభిప్రాయం. అయితే, పర్యటనల తేదీలు, మార్గం, పాల్గొనే నాయకులు, ప్రజా సమీకరణపై స్పష్టత రావాల్సి ఉంది. అధినేత నుంచి తుది నిర్ణయం వెలువడిన తర్వాతే క్షేత్రస్థాయి నాయకులు తమ కార్యక్రమాలను ఖరారు చేసుకునే అవకాశం ఉంది.

వ్యూహం ఎలా ఉండబోతోంది?

ప్రాజెక్టుల సందర్శనను ఒకరోజు కార్యక్రమంగా నిర్వహించాలా? లేక పలు జిల్లాలను కలుపుతూ దశలవారీగా చేపట్టాలా? అన్నది కూడా కీలకమే. ప్రాజెక్టుల వారీగా సమస్యలను గుర్తించి, వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఒక మార్గమైతే.. రైతులతో సభలు, గ్రామస్థాయి సమావేశాలు, ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి పెంచడం మరో మార్గం. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకెళ్తేనే కార్యక్రమం రాజకీయంగా ప్రభావం చూపుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అదే సమయంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చే సమాధానాలు, ప్రాజెక్టుల నిర్వహణపై అధికారిక వివరాలు, నీటి విడుదలకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు కూడా ఈ రాజకీయ పోరాటంలో కీలకంగా మారనున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలకు పరిమితం కాకుండా వాస్తవ గణాంకాలు, క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా పోరాటం సాగించాల్సిన అవసరం ఉంది. మొత్తంగా, ప్రాజెక్టుల సందర్శనపై బీఆర్ఎస్ అధిష్ఠానం ఎప్పుడు స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుంది? కేసీఆర్ ఎప్పుడు ప్రజాక్షేత్రంలోకి వస్తారు? రైతుల సమస్యలను రాజకీయ ఉద్యమంగా ఏ విధంగా మలుస్తారు? అన్న ప్రశ్నలకు సమాధానాల కోసం పార్టీ కేడర్‌తో పాటు రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ప్రకటన నుంచి కార్యాచరణకు పార్టీ ఎప్పుడు అడుగు వేస్తుందన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

కృష్ణానదిలో మల్లేశ్వరం ద్వీపం

మహబూబ్ నగర్,నల్లమల అటవీ అందాలు, కృష్ణానది పరవళ్లు, ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనంతో ప్రత్యేక గుర్తింపు పొందిన కొల్లాపూర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. సోమశిల, మల్లేశ్వరం ప్రాంతాల్లో రూ. 57.63 కోట్లతో పనులు చేపట్టారు. సోమశిల ఆలయంలో రూ. 6 కోట్లతో వసతి, క్యాంటీన్, పిల్లల ఆటస్థలం ఏర్పాటు చేస్తున్నారు. మల్లేశ్వరం ద్వీపంలో రూ. 47.44 కోట్లతో 30 కాటేజీలు, స్పా, వాచ్‌టవర్, బోటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. బోటింగ్ పనులు పూర్తికాగా, ఇతర పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి.చుట్టూ పచ్చని నల్లమల అటవీ ప్రాంతం.. చెంతనే పరవళ్లు తొక్కే కృష్ణానది.. ఒకేచోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం.. ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక వైభవం కలగలిసిన కొల్లాపూర్ ప్రాంతం పర్యాటకులను ఆకర్షిస్తోంది. తెలంగాణలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల, పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం ప్రాంతాల్లో సుమారు రూ. 57.63 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాయి. ఆర్నెల్లుగా కొనసాగుతున్న ఈ పనులు పూర్తయితే పర్యాటకులకు బస, బోటింగ్, వినోదం, ఆధ్యాత్మిక సందర్శన వంటి అనేక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.కొల్లాపూర్ మండలంలోని సోమశిల శ్రీలలితా సోమేశ్వర ఆలయం ఈ ప్రాంతానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ ఆలయంలోనే ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకునే అవకాశం ఉండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ఆలయానికి వచ్చే భక్తులు, పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించేందుకు రూ. 6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు డార్మిటరీ గదులు, ప్రసాద పంపిణీ కేంద్రం, క్యాంటీన్, చిన్నపిల్లల కోసం ఆటస్థలం ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆలయ పరిసరాల్లో జరుగుతున్న పనులు సుమారు 50 శాతం పూర్తయ్యాయి. వీటితో కుటుంబ సమేతంగా వచ్చే వర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కలగనున్నాయి.మరోవైపు పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం వద్ద కృష్ణానదిలో ఉన్న ద్వీపాన్ని ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ. 47.44 కోట్లు మంజూరు చేసింది. ద్వీపం ప్రకృతి అందాలను ఆస్వాదించేలా 30 కాటేజీలు, స్పా ఏరియా, వాచ్‌టవర్, బోటింగ్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. నదీ జలాల మధ్య ప్రకృతి ఒడిలో సేదతీరాలనుకునే పర్యాటకులకు ఈ ప్రాంతం ప్రత్యేక అనుభూతిని అందించనుంది. ప్రస్తుతం ఐలాండ్ అభివృద్ధి పనులు సుమారు 30 శాతం పూర్తయ్యాయి. జూన్ నాటికి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పర్యాటకశాఖ ఏఈఈ తెలిపారు.సోమశిలకు వచ్చే పర్యాటకులకు బోటింగ్ ప్రధాన ఆకర్షణగా ఉంది. కృష్ణానదిలో పదవ ప్రయాణం ద్వారా నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించే అవకాశం ఉండటంతో పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వీఐపీ పుష్కరఘాట్ వద్ద రూ. 1.69 కోట్లతో బోటింగ్ సంబంధిత పనులను పూర్తి చేశారు. అదనంగా రూ. 2.50 కోట్లతో బోటింగ్ షెడ్డు నిర్మించాల్సి ఉంది. ఘాట్ వద్ద పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తే పదవ ప్రయాణం మరింత సులభతరం కానుంది. ప్రస్తుతం పుష్కరఘాట్ అభివృద్ధి పనులు 40 శాతం పూర్తయ్యాయి.మొత్తంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో చేపట

ప్రకాష్ రాజ్ కు అవకాశాలు తక్కువ

బెంగళూరు,దశాబ్దాలుగా వర్సటైల్ నటుడిగా భారతీయ సినిమాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రకాష్ రాజ్, ఈమధ్య కాలంలో తరచూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా తనకు చిత్ర పరిశ్రమలో అవకాశాలు తగ్గడానికి రాజకీయాలు మాట్లాడటమే కారణమంటూ ఆయన భార్య పోనీ వర్మతో మీడియా ఇంటర్వ్యూల్లో చెప్పిస్తున్నారు.ప్రకాష్ రాజ్ ఈనాటి నుంచి కాదు, కొన్నేళ్లుగా బహిరంగంగా రాజకీయ వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. అంతటి తీవ్రమైన రాజకీయ అభిప్రాయాలు వ్యక్తం చేసిన కాలంలోనూ ఆయనను ఇండస్ట్రీ ఆదరించింది, వరుస అవకాశాలు ఇచ్చింది.మరి ఇప్పుడు అవకాశాల గ్రాఫ్ కాస్త తగ్గేసరికి రాజకీయాల వల్లే తనను తొక్కేస్తున్నారంటూ నెపం నెట్టేయడం ఎక్కడి న్యాయమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.ఒక నటుడు రాజకీయాల్లోకి వచ్చినంత మాత్రాన సినీ పరిశ్రమ వారిని దూరం పెడుతుందనుకోవడం పూర్తిగా అపోహే. చలనచిత్ర చరిత్రను పరిశీలిస్తే ఎన్టీఆర్, ఎంజీఆర్, కమల్ హాసన్, పవన్ కళ్యాణ్ వరకు ఎంతో మంది నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తూనే సినిమాల్లోనూ రికార్డు విజయాలు సాధించారు. రాజకీయ అభిప్రాయాలు ఉన్న ప్రతి నటుడికి ఇండస్ట్రీ ఎప్పుడూ రెడ్ కార్పెట్ పరచి నెత్తిన పెట్టుకోవాలని కోరుకోవడం కూడా సమంజసం కాదు. వయసు రీత్యా పాత్రల ఎంపిక మారడం, నూతన నటీనటుల రాక, ప్రేక్షకుల అభిరుచుల్లో మార్పుల వల్ల ఎంతో మంది దిగ్గజ నటులకు అవకాశాల తీవ్రత తగ్గుతుంటుంది. కానీ దానికి తమ సొంత రాజకీయ ఎజెండాను జోడించి సానుభూతి పొందే యత్నం చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న వస్తోంది.ఇక రాజకీయంగా పవన్ కళ్యాణ్‌పై నిత్యం ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించే ప్రకాష్ రాజ్, వ్యక్తిగత ప్రాధాన్యతలకు పవన్ కళ్యాణ్ ఇచ్చే గౌరవాన్ని విస్మరిస్తున్నారు. సిద్ధాంత పరంగా విభేదాలు ఉన్నప్పటికీ, ప్రకాష్ రాజ్‌లోని నటుడిని గౌరవిస్తూ పవన్ కళ్యాణ్ తన అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ఓజీ లో ఆయనకు కీలక పాత్ర ఇచ్చారు. రాజకీయాలు వేరు, వృత్తి వేరు అనే ఉదారతను పవన్ కళ్యాణ్ నిరూపించినప్పటికీ.. వార్తల్లో నిలిచేందుకో మళ్లీ పవన్ పైనే నిందలు వేయడం ప్రకాష్ రాజ్ ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా కనిపిస్తోంది.సినీ పరిశ్రమ అనేది కేవలం సృజనాత్మకత, వ్యాపార సూత్రాల ఆధారంగా నడుస్తుంది తప్ప, కేవలం ఒకరి రాజకీయ అభిప్రాయాల ఆధారంగా అవకాశాలను నిలిపివేసేంత చిన్న మనస్తత్వంతో ఉండదు. తనకున్న నటన ప్రతిభతో ఎన్నో అద్భుతమైన పాత్రలను పండించిన ప్రకాష్ రాజ్, స్వీయ విశ్లేషణ చేసుకోకుండా రాజకీయ బాధితుడిని అని కలరింగ్ ఇచ్చుకోవడం ఆయన స్థాయికి తగదని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఒక ఆర్టిస్టుగా ప్రజాదరణ పొందడం వేరు, రాజకీయ లబ్ధి కోసం ఇండస్ట్రీపై బురద చల్లడం వేరనే విషయాన్ని ప్రేక్షకులు కూడా గమనిస్తూనే ఉన్నారు.

చైనా, రష్యాపై గూఢచర్యం చేస్తున్నాం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యంతర ఎన్నికల ప్రచారాన్ని ముగిస్తూ చైనా, రష్యాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశాలు అమెరికాపై నిఘా పెట్టినట్లే తాము కూడా వాటిపై నిఘా పెడుతున్నామని చెప్పారు. పైగా, వాటి కంటే మెరుగ్గా గూఢచర్యం చేయగలమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో యుద్ధాన్ని సమర్థించుకున్నారు. ద్రవ్యోల్బణం తగ్గుతోందని, చమురు ధరలు కూడా దిగివస్తున్నాయని పేర్కొన్నారు. అమెరికాపై చైనా, రష్యా గూఢచర్యం చేస్తున్నాయన్న ఆందోళనలను ట్రంప్ తోసిపుచ్చారు. అయోవాలోని డుబుక్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడారు. చైనా, రష్యా అమెరికాపై నిఘా పెడుతున్నాయని తనకు తెలుసని చెప్పారు. తాము కూడా ఆ దేశాలపై నిఘా ఉంచుతున్నామని, ఈ విషయంలో తమదే పైచేయి అని వ్యాఖ్యానించారు. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీశామని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశానికి రాడార్లు, వైమానిక రక్షణ ఆయుధాలు లేవని అన్నారు. నాయకులు కూడా లేకుండా చేశామని వ్యాఖ్యానించారు. చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు కూడా ఎవరూ సిద్ధంగా లేరని చెప్పారు. యుద్ధాన్ని తాము ప్రారంభించలేదని, ముగింపు దశకు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. కాన్సస్‌లోని సలీనాలో జరిగిన మరో సభలో ట్రంప్ ఆర్థిక అంశాలపై మాట్లాడారు. గత మూడు నెలల్లో ద్రవ్యోల్బణం 1.7 శాతానికి తగ్గిందని తెలిపారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ నుంచి అధిక ధరల సమస్యను వారసత్వంగా పొందానని, తాను దానికి కారణం కాదని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాన్ని సంపాదించకుండా అడ్డుకున్నామని పేర్కొన్నారు. బరాక్ ఒబామా, బైడెన్ హయాంలతో పోలిస్తే ప్రస్తుతం చమురు ధరలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. యుద్ధం ముగిసిన తర్వాత ధరలు భారీగా పడిపోతాయని అంచనా వేశారు. దేశ భద్రత, ప్రపంచ శాంతి కోసం ఇంధన ధరలు పెరగడం చిన్న మూల్యమేనని వ్యాఖ్యానించారు. అమెరికాలో మంగళవారం మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో ట్రంప్ డుబుక్‌లో రెండు గంటలకు పైగా ప్రసంగించారు. అనంతరం సలీనాకు వెళ్లి చివరి ప్రచార సభలో పాల్గొన్నారు.

1300 కే ఏపీలో ధరణి రైస్

రాజమండ్రి,దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో బహిరంగ మార్కెట్లో బియ్యంతోపాటు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. గతంలో ఎప్పుడూలేని విధంగా పలు రకాలకు చెందిన బియ్యం కిలో రూ. 80 నుంచి రూ.100కు చేరింది. దీంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ఏపీ ప్రభుత్వం వారికి శుభవార్త చెప్పింది.భారీగా పెరుగుతున్న బియ్యం, నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు ఊరట కలిగించేలా రాయితీపై పలు రకాల వస్తువులను అందిస్తోంది. ఫైన్ రకం బియ్యంతోపాటు.. ఉల్లిపాయతోపాటు ఇతర కూరగాయలను రాయితీపై అందిస్తోంది. అయితే, ఏపీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేదలకు ఊరటనిచ్చే విధంగా రూ. 1300లకే ధరణి బ్రాండ్ 26కిలోల సన్నబియ్యం బస్తాను అందుబాటులోకి తీసుకొచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా పథకం అమలులో తిరుపతి జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లాలోని రెండు ప్రధాన రైస్ మిల్లుల నుంచి తిరుపతి జిల్లాతోపాటు చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, పుట్టపర్తి, వైఎస్ఆర్ కడప, కర్నూలు, నంద్యాల మొత్తం ఎనిమిది జిల్లాలకు ధరణి బియ్యం బస్తాలను సరఫరా చేస్తున్నారు. ప్రతీరోజూ వేలాది క్వింటాళ్ల బియ్యం రైతుబజార్లు, పంపిణీ కేంద్రాలకు రవాణా అవుతోంది. తక్కువ ధరకు అందిస్తున్న 26కిలోల ధరణి బ్రాండ్ సన్న బియ్యం బస్తాలను అర్హులైన ప్రతీఒక్కరికీ పంపిణీ చేయాలనే లక్ష్యంతో ఆధార్ కార్డుతో అనుసంధానం చేశారు. బస్తాను పొందే వినియోగదారుని పేరు, ఆధార్, ఫోన్ నెంబర్లను నమోదు చేస్తున్నారు.పాస్తా ఎంచుకోండిఇదిలాఉంటే.. ఈ ధరణి బ్రాండ్ బియ్యాన్ని రైతు బజార్లలో మాత్రమే కాకుండా మొబైల్ వాహనాల ద్వారా మున్సిపాలిటీలు, మండల కేంద్రాలకు కూడా విక్రయాలను విస్తరించాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ.49, రూ.50కు విక్రయించాలని అన్నారు. మిగిలిన బియ్యం ధరలపైనా నియంత్రణ ఉండేలా చూడాలని అధికారులకు

రెచ్చిపోతున్న బంగ్లాదేశ్ ను కర్ర కాల్చి వాత పెడుతోన్న భారత్..

న్యూఢిల్లీ,మూడు పదుల క్రితం “తీసుకోబావా.. నీళ్లన్నీ నీవే” అని రాసిచ్చినగంగా జలాల ఒప్పందం గడువు తీరడంతో ఢాకా పెద్దలకు ఉన్నట్టుండి చలిజ్వరం పట్టుకుంది. “పాత ఒప్పందాన్నే యథాతథంగా పళ్లెంలో పెట్టి మళ్ళీ ఐదారేళ్ళ బహుమతిగా ఇస్తారులే” అని గాలిలో మేడలు కట్టిన బంగ్లాదేశ్ పాలకులకు.. ఈసారి మోదీ సర్కార్ మైండ్ బ్లాక్ అయ్యే రేంజ్ మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేలా ఉంది. “బెంగాల్, బీహార్ రైతులు నోళ్ళు వెళ్లబెట్టి చూస్తుంటే... మేము మాత్రం ఉచితంగా నీళ్ళు వదిలి ఛారిటీ ట్రస్ట్ నడుపుతున్నామా ఏంటి?” అంటూ భారత్ వేస్తున్న కొత్త నీటి లెక్కలు చూసి.. ఇటు సరిహద్దు దాటి నీళ్ళు ప్రవహిస్తాయో లేదో గానీ అటు ఢాకా దౌత్యవేత్తల ఛర్మలు మాత్రం తడిసి ముద్దవుతున్నాయి.భారత్–బంగ్లాదేశ్ సంబంధాలలో అత్యంత కీలకమైన.. మూడు దశాబ్దాల నాటి గంగా జలాల పంపిణీ ఒప్పందం 2026 డిసెంబర్ 12 నాటికి ముగింపు దశకు చేరుకుంటోంది. 1996లో కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం భవిష్యత్తుపై ఇప్పుడు నూతన చర్చలకు తెరలేచింది. అయితే గతంలో ఉన్న నిబంధనలను యథాతథంగా కొనసాగించేందుకు భారత్ సిద్ధంగా లేదనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా.. దేశీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే దౌత్య సంబంధాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు భారత ప్రభుత్వం ఒక వ్యూహాత్మక అడుగు ముందుకు వేస్తోంది.1996 నాటి పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం జనాభా పెరుగుదల, తాగునీటి ఎద్దడి, విస్తరిస్తున్న వ్యవసాయం, పారిశ్రామిక అవసరాలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి సరిహద్దు రాష్ట్రాల నీటి అవసరాలను విస్మరించి నిర్ణయం తీసుకోలేమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. బీహార్, బెంగాల్ ప్రజల భవిష్యత్తు నీటి అవసరాలను సమగ్రంగా సమీక్షించిన తరువాతే నూతన ఒప్పంద రూపకల్పన జరుగుతుందని స్పష్టమవుతోంది. ఇది కేవలం ఒక విదేశాంగ సంబంధిత నిర్ణయం మాత్రమే కాక.. మన రైతులు, స్థానిక ప్రజల జీవనాధారంతో ముడిపడి ఉన్న అత్యంత సున్నితమైన అంశం.గడిచిన ముప్పై ఏళ్లలో వాతావరణ మార్పుల వల్ల వర్షపాతంలో తీవ్ర హెచ్చుతగ్గులు, కరువు–వరదల తీవ్రత పెరిగాయి. ఈ నేపథ్యంలో పాత గణాంకాల ఆధారంగా మరో 30 ఏళ్లకు ఒప్పందం చేసుకోవడం శాస్త్రీయంగా



సమంజసం కాదన్నది నిపుణుల అభిప్రాయం. అందుకే అత్యవసర పరిస్థితులలో నీటి నిర్వహణ, తాజా ప్రవాహ సమాచారం మార్పిడి, మరింత సౌలభ్యం కలిగిన నిబంధనలతో కూడిన స్వల్పకాలిక లేదా సమీక్షించదగిన ఒప్పందాల వైపు భారత్ మొగ్గు చూపుతోంది.దిగువన ఉన్న బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయానికి, పద్మా నది నీటి లభ్యత అత్యంత కీలకమైనది. ఉప్పునీటి ప్రభావం పడకుండా ఉండటానికి వారు తగినంత నీటి వాటాను ఆశిస్తున్నారు. కాబట్టి భారతదేశం తన విశ్వసనీయతను నిలబెట్టుకుంటూనే, పొరుగు దేశానికి న్యాయమైన వాటా అందేలా.. అదే సమయంలో తన రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా సమతుల్యమైన వ్యూహాన్ని రచిస్తోంది.నదులు రాజకీయ సరిహద్దులను దాటి ప్రవహిస్తాయి. ఈ సవాలును ఒక వివాదంగా కాకుండా.. సరిహద్దు దేశాల మధ్య నూతన దౌత్య సహకారానికి.. ఆధునిక నదీ జలాల నిర్వహణకు ఒక అవకాశంగా మలచుకోవాల్సిన సమయం వచ్చింది. భారతదేశం తీసుకునే ఈ నిర్ణయం బంగ్లాదేశ్ పై ఎలాంటి ప్రభావం చూపించబోతున్నదన్నది వేచిచూడాలి.

మల్కారం క్వారీ గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి

మేడ్చల్ జిల్లా,సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన ఇద్దరు విద్యార్థులు నీటిలో మునిగి మృతి చెందిన విషాద సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం క్వారీ గుట్టల్లో చోటుచేసుకుంది.

‘ఓటు’పై ఏడు ప్రశ్నలు.. ఎన్నో భయాలు!



న్యూఢిల్లీ,ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాణం. ఓటు ప్రజాస్వామ్యానికి పునాది. ఆ ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది. ఓటర్ల జాబితాలో తప్పులు సరిదిద్దడం, మరణించినవారి పేర్లు తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం విధులు. కానీ ఈ ప్రక్రియలోనే అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉంటే? లక్షలాది మంది ఓటు హక్కు ప్రశ్నార్థకమైతే? నిర్ణయాలు, ప్రమాణాలు ప్రజలకు తెలియకుండా ఉంటే? అది కేవలం పరిపాలనా సమస్య కాదు. ప్రజాస్వామ్యానికి సంబంధించిన మౌలిక ప్రశ్న.దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ఎస్ఐఆర్) ఇప్పుడు ఇలాంటి ప్రశ్నలనే ముందుకు తెస్తోంది. ఎన్నికల సంఘం సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్, సమాచార హక్కు చట్టం కింద వచ్చిన సమాధానాలు అనేక సందేహాలకు తావిస్తున్నాయి. అక్టోబర్ 29న ఢిల్లీలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎఐఎస్ఎ) జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా, ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు, స్వరాజ్ ఇండియా వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్, సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్, సమాచార హక్కు ఉద్యమకారిణి, సతర్క్ నాగరిక్ సంఘటన్ వ్యవస్థాపకురాలు, ఎన్‌సిపిఆర్ఐ వర్కింగ్ కమిటీ సభ్యురాలు అంజలి భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏడు కీలక ప్రశ్నలను ప్రధానంగా యోగేంద్ర యాదవ్ ముందుకు తెచ్చారు.

మొదటి ప్రశ్న: దేశవ్యాప్త సర్ నిర్ణయం ఎవరు తీసుకున్నారు?

దేశవ్యాప్తంగా సర్ చేపట్టాలని నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు? ఎవరు తీసుకున్నారు? మిగిలిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు ఎప్పుడు తెలియజేశారు? అక్టోబర్ 26న సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్లో మూడు కీలక ఉత్తర్వులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని ఎన్నికల సంఘం పేర్కొంది. మరి ఆ నిర్ణయాలకు సంబంధించిన ఫైళ్లు, సమావేశ వివరాలు, ఆమోద పత్రాలు ఎక్కడ ఉన్నాయి?

రెండో ప్రశ్న: ఫారం– 6లో మార్పులు ఎవరి ఆదేశాలతో జరిగాయి?

కొత్త ఓటరు నమోదుకు ఉపయోగించే ఫారం– 6 ఆన్‌లైన్ నమూనాలో అదనపు ప్రకటనను చేర్చారు. అది తప్పనిసరా? స్వచ్ఛందమా? ఆ మార్పునకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఆమోదించిన నమూనాకు భిన్నంగా మార్పులు చేయడానికి అధికారిక అనుమతి ఉందా? ఈ విషయంలో ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలి.

మూడో ప్రశ్న: ఓటర్ల పేర్లను మార్చే అధికారం ఎవరిది?

ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడం, తొలగించడం ఎన్నికల నమోదు అధికారుల (ఇఆర్ఒఎస్) బాధ్యత. అయితే సాఫ్ట్‌వేర్ ద్వారా ఇతర స్థాయిల్లో జోక్యం జరిగిందా? గుజరాత్ ప్రధాన ఎన్నికల అధికారి ఇఆర్ఒలకు సాఫ్ట్‌వేర్ యాక్సెస్ కల్పించాలని కోరుతూ ఎనిమిది లేఖలు రాసినట్లు సమాచారం. మహారాష్ట్ర నుంచి కూడా ఇలాంటి లేఖలు వెళ్లినట్లు అధికారులు చెబుతున్నారు. చట్టబద్ధంగా బాధ్యత కలిగిన అధికారులకే సాంకేతిక ప్రవేశం ఎందుకు సమస్యగా మారింది?

నాలుగో ప్రశ్న: పశ్చిమబెంగాల్లో 16 లక్షల అప్పీళ్లు ఎవరు దాఖలు చేశారు?

పశ్చిమబెంగాల్లో ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పును సవాలు చేస్తూ సుమారు 16.1 లక్షల అప్పీళ్లు దాఖలయ్యాయి. ఎన్నికల సంఘం అఫిడవిట్ ప్రకారం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి చెందిన అధికారులు సుప్రీంకోర్టు గత ఆదేశాల ఆధారంగా తమ అధికార పరిధిలో వాటిని దాఖలు చేశారు. అయినప్పటికీ ఈ అప్పీళ్లను దాఖలు చేయాలని నిర్ణయించింది ఎవరు? వాటికి సంబంధించిన ఆధారాలు, అధికారిక వివరాలు ఏమిటి? ఈ వ్యవహారంపై పూర్తి స్పష్టత అవసరం.

ఐదో ప్రశ్న: లాజికల్ డిస్క్రిపెన్సీ ప్రమాణాలు ఎందుకు రహస్యంగా ఉన్నాయి?

ఓటర్ల వివరాల్లో తేడాలున్నాయని పేర్కొంటూ ‘లాజికల్ డిస్క్రిపెన్సీ’ ప్రమాణాలను ఉపయోగిస్తున్నారు. ఆ ప్రమాణాలు ఏమిటి? వాటిని నిర్ణయించింది ఎవరు? ఏ సాఫ్ట్‌వేర్ ఆధారంగా పేర్లను గుర్తిస్తున్నారు? సంబంధిత ఓటర్లకు నోటీసులు ఇచ్చారా? వారి వివరణలను ఎలా పరిశీలిస్తున్నారు? ఓటు హక్కును ప్రభావితం చేసే ప్రమాణాలు ప్రజలకు తెలియాలి.

ఆరవ ప్రశ్న: ఫారం–7 ద్వారా వేల సంఖ్యలో అభ్యంతరాలు ఎలా వచ్చాయి?

ఓటర్ల పేర్ల తొలగింపునకు అభ్యంతరం తెలియజేయడానికి ఫారం–7 ఉపయోగిస్తారు. వేల సంఖ్యలో అభ్యంతరాలు ఒకేసారి ఎలా దాఖలయ్యాయి? ప్రభుత్వ అధికారులు ఇతరుల తరఫున ఈ ఫారాలు సమర్పించవచ్చా? ప్రతి అభ్యంతరాన్ని వ్యక్తిగతంగా పరిశీలించారా? పేరు తొలగించే ముందు సంబంధిత ఓటరుకు సమాచారం ఇచ్చారా?

ఏడో ప్రశ్న: సర్ పూర్తయిన తర్వాత కూడా పేర్లు ఎలా చేరుతున్నాయి?

సర్ పూర్తయిన తర్వాత కూడా ఓటర్ల జాబితాలో పేర్లు చేరుతున్నాయా? ఫారం–8 ద్వారా ఒకరి తరఫున దరఖాస్తు సమర్పించినప్పుడు ఆ వ్యక్తికి తెలియజేస్తున్నారా? వారి అనుమతి లేకుండా వారి పేరుతో దరఖాస్తులు ఎలా దాఖలవుతున్నాయి? ఈ ప్రక్రియలో పారదర్శకత ఉండాలి.ఈ ప్రశ్నలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అంజలి భరద్వాజ్ వెల్లడించిన సమాచార హక్కు సమాధానాల ప్రకారం, దేశవ్యాప్త సర్ నిర్ణయానికి సంబంధించిన ఫైళ్లు అందుబాటులో లేవని అధికారులు తెలిపారు. అయితే సుప్రీం కోర్టుకు సమర్పించిన అఫిడవిట్లో 2025 జూన్ 24, అక్టోబర్ 27, 2026 మే 14 తేదీల ఉత్తర్వులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ వైరుధ్యానికి వివరణ అవసరం. ప్రశాంత్ భూషణ్ కూడా అత్యవసర పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిర్ణయాలు తీసుకుని, తర్వాత అధికారిక రికార్డుల్లో నమోదు చేయవచ్చన్న వివరణపై ప్రశ్నలు లేవనెత్తారు.అక్టోబర్ 28న సుప్రీం కోర్టులో జరిగిన విచారణ ఈ చర్చకు మరింత ప్రాధాన్యత ఇచ్చింది. ఫారం– 6, 7, 8ల నిర్దేశిత నమూనాలను మార్చడం కుదరదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే అవసరమైన అదనపు ప్రకటనలు జోడించే అంశం వేరని కూడా స్పష్టం చేసింది. ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్న వ్యక్తి పేరు తొలగిపోయినంత మాత్రాన అతడిని కొత్త ఓటరుగా పరిగణించి ఫారం–6 నింపాలని కోరడం ఎందుకని ప్రశ్నించింది. అలాంటి ఓటర్లను ఎన్నికల సంఘమే సంప్రదించి, పేర్ల పునరుద్ధరణకు సరళమైన మార్గం చూపాలని సూచించింది.ఇదే విచారణలో ‘లాజికల్ డిస్క్రిపెన్సీ’ విధానం చట్టబద్ధతపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి స్పష్టం చేశారు. బీహార్ సర్ తీర్పు ఈ విధానానికి ఆమోదం కాదని, పశ్చిమ బెంగాల్లో తాత్కాలిక ఏర్పాటుగా మాత్రమే అనుమతించామని పేర్కొన్నారు. ఇవి విచారణలో చేసిన వ్యాఖ్యలు మాత్రమే. తుది తీర్పు కాదు.ఓటర్ల జాబితాలో చనిపోయినవారి పేర్లు ఉండకూడదు. ఒకే వ్యక్తి పేరు అనేక చోట్ల ఉండకూడదు. అర్హత లేని పేర్లు తొలగించాలి. సర్ లక్ష్యం అదే కావాలి. కానీ అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు. రాజ్యాంగంలోని 324వ అధికరణ ఎన్నికల నిర్వహణ బాధ్యతను ఎన్నికల సంఘానికి అప్పగిస్తుంది. 325వ అధికరణ మతం, జాతి, కులం, లింగం వంటి కారణాల ఆధారంగా మాత్రమే ఎవరినీ ఓటర్ల జాబితా నుంచి మినహాయించరాదని చెబుతుంది. 326వ అధికరణ వయోజన ఓటు హక్కుకు పునాది. ఈ సూత్రాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందాలి.సర్ ప్రక్రియలో పేదలు, వలస కార్మికులు, దళితులు, ఆదివాసీలు, ముస్లిం మైనారిటీలు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. చిరునామా మారడం, పత్రాలు లేకపోవడం, డిజిటల్ ప్రక్రియపై అవగాహన లేకపోవడం వంటి కారణాలతో వారి పేర్లు తొలగిపోయే అవకాశం ఉంది. అందుకే ప్రతి తొలగింపునకు కారణం ఉండాలి. నోటీసు ఇవ్వాలి. వివరణ ఇచ్చుకునే అవకాశం కల్పించాలి. అప్పీలుకు తగిన సమయం ఇవ్వాలి.ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగ సంస్థ. ప్రభుత్వ ఒత్తిళ్లకు అతీతంగా నిష్పాక్షికంగా వ్యవహరించాలి. రాజకీయ విమర్శలుగా కొట్టిపారేయకుండా, ప్రతి ప్రశ్నకు ఆధారాలతో సమాధానం చెప్పాలి. సర్ నిర్ణయానికి సంబంధించిన రికార్డులు, ఫారాల మార్పులకు అనుమతులు, సాఫ్ట్‌వేర్ విధానం, లాజికల్ డిస్క్రిపెన్సీ ప్రమాణాలు ప్రజలకు వెల్లడించాలి. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు తన పేరు జాబితాలో ఉందో లేదో తెలుసుకునే అవకాశం కల్పించాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిర్వహించడం మాత్రమే ముఖ్యం కాదు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికీ ఓటు వేసే అవకాశం కల్పించడం అంతకంటే ముఖ్యం. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ముందుగా ఓటు హక్కును కాపాడాలి. ఓటు హక్కును కాపాడాలంటే ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పాక్షికత తప్పనిసరి!

మరో వాయిగండం...

విశాఖపట్టణం,బంగాళాఖాతంలో ఏర్పడిన మురసు తుపాను వేగంగా ముందుకు కదులుతుండటంతో ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే అర్నాట్ తుపాను ప్రభావంతో జరిగిన నష్టం నుంచి పూర్తిగా కోలుకోకముందే మరో తుపాను ముప్పు పొంచి ఉండటం ప్రజలను కలవరపెడుతోంది. ముఖ్యంగా దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలకు వాతావరణశాఖ భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమవుతోంది.బంగాళాఖాతంలో ఏర్పడిన మురసు తుపాను గత ఆరు గంటల్లో గంటకు 23 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ప్రస్తుతం చెన్నైకి 560 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 660 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 640 కిలోమీటర్లు, నెల్లూరుకు 630 కిలోమీటర్లు, ఒంగోలుకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. తుపాను కదలికలను వాతావరణశాఖ నిశితంగా పరిశీలిస్తోంది. రేపు ఉదయానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇది తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని అంచనా వేస్తోంది.మురసు తుపాను తీరం దాటే సమయంపై వాతావరణశాఖ అంచనాలు ఆసక్తికరంగా మారాయి. సోమవారం అర్ధరాత్రి లేదా ఎల్లుండి తెల్లవారుజామున నెల్లూరు నుంచి నరసాపురం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని భావిస్తున్నారు. తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు, భారీ వర్షాలు నమోదయ్యే ప్రమాదం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.ముఖ్యంగా సముద్ర తీరానికి సమీపంలో నివసించే మత్స్యకార కుటుంబాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.తుపాను ప్రభావం కేవలం తీర ప్రాంతాలకే పరిమితం కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలపై ఉండనుంది. మరో మూడు రోజుల పాటు దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చని, వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండకూడదని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల సమయంలో వరద నీటితో నిండిన రహదారులను దాటేందుకు ప్రయత్నించవద్దని చెబుతున్నారు.మురసు తుపాను నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని, అధికారుల నుంచి వచ్చే హెచ్చరికలను పాటించాలని కోరారు. అవసరమైన మందులు, తాగునీరు,

అడ్డదారిలో అధికారం లాక్కోవాలని చూస్తున్న కాంగ్రెస్: అమిత్ షా



హైదరాబాద్,ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో గెలిచే సత్తా లేక, ప్రజల తీర్పును గౌరవించే సంస్కారం కొరవడిన కాంగ్రెస్ పార్టీ.. దేశంలో అరాచకత్వాన్ని సృష్టించి అడ్డదారిలో అధికారాన్ని లాక్కోవాలని చూస్తోందని అమిత్ షా హైదరాబాద్‌లో ఆరోపించారు. మహాపాదయాత్ర తర్వాత సభలో ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్న స్వతంత్ర వ్యవస్థలను కూల్చివేయడమే విపక్ష కూటమి ఏకైక అజెండాగా మారిందని మండిపడ్డారు. తప్పుడు ఆరోపణలతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా డిమాండ్ చేయడం ఎన్నికల వ్యవస్థలను బ్లాక్‌మెయిల్ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాంలీలా మైదాన్ ర్యాలీలు ప్రజల మద్దతు లేని రాజకీయ డ్రామాలని, అరాచక శక్తుల కుట్రల నుంచి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి బీజేపీ దేశవ్యాప్తంగా పోరాడుతుందని స్పష్టం చేశారు.ఇండియా కూటమి నాయకులు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో చేసిన ఆందోళనలను నేరుగా తిప్పికొట్టారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఏకంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను పచ్చి అబద్ధాలుగా కొట్టిపారేశారు. చనిపోయిన మూడు కోట్ల మందివి, చొరబాటుదారులవి మాత్రమే తీసేస్తున్నారన్నారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ పనులను నిర్వహిస్తున్నది కేంద్ర బలగాలు కాదు, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని ఉద్యోగులే. మీ ప్రభుత్వాల కింద పనిచేసే అధికారులే ప్రక్రియ చేస్తుంటే.. సీఈసీపై, ఎన్నికల సంఘంపై అసత్య ప్రచారాలు ఎలా చేస్తారు? అని కాంగ్రెస్ నాయకత్వాన్ని సూటిగా నిలదీశారు.తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, ఢిల్లీ అధిష్టానం కనుసన్నల్లో రాజకీయ నాటకాలకు తెరలేపిందని అమిత్ షా మండిపడ్డారు. ఓట్ల రాజకీయం కోసమే ఎన్నికల ప్రక్రియను, రాజ్యాంగ సంస్థలను వివాదాస్పదం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై బీజేపీ పోరాటం ఆగదని, రాబోయే రోజుల్లో ప్రజా తీర్పుతోనే అరాజక శక్తులకు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.అంతకు ముందు నిజాం కాలేజీ ప్రాంగణం నుంచి మొజంజాహి మార్కెట్ వరకు నిర్వహించిన ప్రజాస్వామ్యాన్ని కాపాడండి -- అరాచకాన్ని తరిమికొట్టండి మహా పాదయాత్ర భారీ జనసందోహం నడుమ దద్దరిల్లింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు, ఎంపీలు, ముఖ్య నాయకులు వెంట నడుస్తుండగా.. అమిత్ షా నేతృత్వంలో వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చారు. కాషాయ జెండాలు, ప్లకార్డులతో మార్కెట్ రహదారులన్నీ జనసంద్రంగా మారాయి. కేంద్ర ఎన్నికల సంఘం, రాజ్యాంగ వ్యవస్థలపై కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న విష ప్రచారానికి వ్యతిరేకంగా సాగిన ఈ పాదయాత్ర ఆద్యంతం క్రమశిక్షణతో కూడిన రాజకీయ బలాన్ని చాటిచెప్పింది.హైదరాబాద్ కు వచ్చిన వెంటనే అమిత్ షా పాతబస్తీలోని చారిత్రాత్మక భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయ దర్శనంతో ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమైంది. పర్యటనలో భాగంగా తొలుత చార్మినార్ చెంతనున్న భాగ్యలక్ష్మి టెంపుల్‌కు చేరుకున్న అమిత్ షాకు ఆలయ అర్చకులు, బీజేపీ ముఖ్య నేతలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు, హారతి సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు.

వరుస తుఫాన్లు... ఏం జరుగుతోంది



విజయవాడ నవంబర్ 3,వారం రోజుల వ్యవధిలో ఏర్పడిన రెండు తుఫాన్లు ఏపీలో వర్షాభావాన్ని పూర్తిగా తగ్గించేశాయనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులపై ప్రత్యర్థుల విమర్శలను ఎదుర్కొనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు రెండు తుఫాన్లు చాలా మేలు చేశాయని విశ్లేషిస్తున్నారు. తుఫాన్ కారణంగా చాలా నష్టం జరిగినప్పటికీ, భారీ వర్షాల కారణంగా వేసవి సవాళ్లను అధిగమించేలా అవకాశం లభించిందని అంటున్నారు. ప్రస్తుతం చేతికందిన పంట కొంతవరకు దెబ్బతిన్నప్పటికీ, రెండో పంటకు పుష్కలంగా నీరు లభించిందని చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇటు రైతుకు అటు ప్రభుత్వానికి నష్టం జరిగినా, ఎల్ నినో ప్రభావం నుంచి రాష్ట్రం పూర్తిగా బయటపడటంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరట లభించినట్లేనని అంటున్నారు. ఎల్ నినో కారణంగా ఈ ఏడాది రాష్ట్రం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంది. సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో రాష్ట్రంలో దాదాపు 450 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయని అంటున్నారు. పంట దిగుబడులు తగ్గిపోతాయనే ఆందోళన ఎక్కువ కావడంతో మార్కెట్లో అనేక రకాల సరకులకు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో ఎన్నడూ లేనట్లు నిత్యావసర వస్తువుల ధరలు నింగిని తాకుతున్నాయి. దీంతో ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని చెబుతున్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబును రాజకీయంగా ఇరుకన పెట్టేందుకు ప్రత్యర్థులు ఈ వాతావరణ పరిస్థితులను కూడా వాడుకుంటున్నారు. రాష్ట్రానికి చెందిన ప్రధాన ప్రతిపక్ష నేతలతోపాటు తెలంగాణకు చెందిన ఒకరిద్దరు ఎమ్మెల్యేలు సైతం చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వర్షాలు కురవవు అనే సెంటిమెంటు ద్వారా రాజకీయం చేయాలని చూశారని అంటున్నారు. అయితే అనూహ్యంగా గత వారం రోజుల్లో రెండు తుఫాన్లు ఏర్పడటంతో రాష్ట్రం వర్షాభావ పరిస్థితుల నుంచి బయటపడిందని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత నెల 28న కోనసీమ తీరాన్ని తాకిన అర్నబ్ తుఫాన్ వల్ల శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు మంచి వర్షాలే కురిశాయి. ఈ వర్షాల కారణంగా 31 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాదాపు 20 లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సమానంగా మేలు కూడా జరిగిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదపు కోస్తా ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరిందని, అన్ని చెరువులు, రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయని చెబుతున్నారు. వాగులు, వంకలు, గెడ్డలు పొంగిపొర్లడంతో రానున్న వేసవికి తాగునీటి సమస్య తలెత్తే అవకాశం లేదని విశ్లేషిస్తున్నారు. వాస్తవానికి ఎల్ నినో కారణంగా 2027 జూన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేదని అంటున్నారు. దీనివల్ల తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. పొరుగున ఉన్న తెలంగాణలో ఇప్పటికే ఈ సమస్య మొదలైందన్న వార్తలు వస్తున్నాయి. అయితే ఏపీకి మాత్రం రెండు తుఫాన్లు తాగునీటి ముప్పు లేకుండా చేశాయని, అదే సమయంలో రబీ పంటలకు సాగునీటి చింత లేకుండా పోయిందని వ్యాఖ్యానిస్తున్నారు. అర్నాబ్ కారణంగా శ్రీకాకుళం నుంచి బాపట్ల వరకు మంచి వర్షాలు కురిస్తే, ఇప్పుడు మురసు తుఫాన్ వల్ల ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం, పల్నాడు జిల్లాలతోపాటు రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక ఈ సీజన్ లో చుక్క నీరు కూడా చేరని పులిచింతల, నాగార్జున సాగర్ కు భారీగా వరద వచ్చే అవకాశం ఉందన్న అంచనాలు ఆ ప్రాజెక్టుల కింద ఉన్న రైతుల్లో ఆశలు రేపుతున్నాయని చెబుతున్నారు. మొత్తానికి ఈ పరిస్థితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊరటనిస్తున్నట్లుగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన చంద్రబాబు హయాంలో వర్షాభావ పరిస్థితులు ఎదురవడం అత్యంత సహజమే అయినప్పటికీ ఆయన రాజకీయ ప్రత్యర్థులు ప్రకృతి శాపంగా విమర్శలు చేయడం ద్వారా సీఎంను మానసికంగా ఇబ్బంది పెట్టేవారని అంటున్నారు. అయితే ఈ సారి ప్రకృతి ఇలాంటి విమర్శలకు అవకాశం ఇవ్వకుండా తాను చంద్రబాబు పక్షాన ఉన్నట్లు నిరూపిస్తోందని అంటున్నారు. గత ఆగస్టులో కర్ణాటక, మహారాష్ట్రల్లో కురిసిన వర్షాలకు కృష్ణా, గోదావరి నదులకు ఒకేసారి వరదలు వచ్చాయి. శ్రీశైలం, పోతిరెడ్డిపాడు లిఫ్ట్ ద్వారా రాయలసీమకు నీటిని తరలించి ఆ ప్రాంతంలో పంటలను కాపాడగలిగారని అంటున్నారు. ఇదే సమయంలో పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసి కృష్ణా డెల్టాకు కరువు ఛాయలు లేకుండా జాగ్రత్త పడ్డారు. ఇప్పుడు మిగిలిన ప్రాంతంలోనూ తుఫాను కారణంగా వర్షాలు కురిసి నీటి కొరత లేకుండా పోయిందని విశ్లేషిస్తున్నారు. ఇదంతా గమనిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబుకు పరిస్థితులు అనుకూలిస్తున్నట్లుగా భావించాల్సివస్తోందని అంటున్నారు.

గ్రీన్ ఎనర్జీకి గ్లోబల్ క్రేజ్.. భారత్‌కు భారీగా పెట్టుబడులు



గ్రీన్ హైడ్రోజన్‌లోనూ ముందడుగు

న్యూఢిల్లీ, భారత పునరుత్పాదక ఇంధన రంగం భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. గత రెండేళ్లలోనే ఈ రంగంలోకి ఏకంగా 67 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 5.6 లక్షల కోట్లు) పెట్టుబడులు వచ్చాయని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సోమవారం వెల్లడించారు. ఒకే రంగంలోకి ఇంత భారీ స్థాయిలో పెట్టుబడులు రావడం దేశ చరిత్రలోనే అత్యంత పెద్ద పరిణామమని ఆయన పేర్కొన్నారు.ఢిల్లీలో జరిగిన 'భారత్ రెన్యూవబుల్ ఎనర్జీ సమిట్ అండ్ ఎక్స్‌పో 2026'లో పాల్గొన్న ఆయన, పునరుత్పాదక ఇంధన రంగంలో సాధించిన ప్రగతిని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ శిలాజేతర ఇంధన ఉత్పత్తి సామర్థ్యం గత రెండేళ్లలోనే 50 శాతానికి పైగా పెరిగిందన్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని, దేశ వృద్ధి రేటు అంచనాలను పలు అంతర్జాతీయ సంస్థలు 7 శాతం వరకు సవరించాయని గుర్తుచేశారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా దేశ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని ప్రపంచ పెట్టుబడిదారులకు జోషి పిలుపునిచ్చారు.

సౌర, పవన విద్యుత్ రంగాల్లో ప్రగతి

2014లో 2.8 గిగావాట్లుగా ఉన్న సౌర విద్యుత్ సామర్థ్యం ప్రస్తుతం 171 గిగావాట్లకు చేరింది. పవన విద్యుత్ సామర్థ్యం 21 గిగావాట్ల నుంచి 60 గిగావాట్లకు పెరిగింది. సోలార్ మాడ్యూళ్ల ఉత్పత్తి సామర్థ్యం 2 గిగావాట్ల నుంచి 225 గిగావాట్లకు చేరగా, సోలార్ సెల్స్ తయారీ సామర్థ్యం 2014లో సున్నా నుంచి ప్రస్తుతం 45 గిగావాట్లకు పెరిగింది. విండ్ టర్బైన్ల తయారీ సామర్థ్యం కూడా 10 గిగావాట్ల నుంచి 24 గిగావాట్లకు చేరింది. ఈ అభివృద్ధి కారణంగా వినియోగదారులకు తక్కువ ధరలకే హరిత విద్యుత్‌ను అందించడంలో భారత్ పురోగతి సాధించిందని మంత్రి తెలిపారు. 2014లో యూనిట్ సోలార్ విద్యుత్ ధర రూ. 5.50గా ఉండగా, ప్రస్తుతం రూ. 2.15కు తగ్గిందన్నారు. సోలార్, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ధర యూనిట్‌కు రూ. 2.70గా ఉందని వివరించారు.

ప్రపంచంలోనే అత్యంత తక్కువ ధరకు గ్రీన్ హైడ్రోజన్‌ను కిలో రూ. 279కు, గ్రీన్ అమ్మోనియాను కిలో రూ. 49.75కు అందించే స్థాయికి భారత్ చేరుకుందని మంత్రి జోషి తెలిపారు. ఈ ఏడాది భారతీయ కంపెనీలు 4 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా కోసం 18 ఒప్పందాలపై సంతకాలు చేశాయని వెల్లడించారు. 2023లో ప్రారంభించిన 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్' కింద కుదిరిన ఒప్పందాల్లో 70 శాతానికి పైగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు కేటాయించారని తెలిపారు. ఈ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల ద్వారా దేశంలోకి సుమారు రూ. 90 వేల కోట్ల (9.5 బిలియన్ డాలర్లు) పెట్టుబడులు రానున్నాయని ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

ఆర్టీసీ బస్సుల కోసం అందోళన

సంగారెడ్డి,ఆర్టీజీ బస్సుల కోసం ప్రజలు రోడ్డెక్కారు. సంగారెడ్డి జిల్లా అందోల్ బస్టాండ్ వద్ద గ్రామస్తులు, ప్రయాణికులే ఆందోళనకు దిగారు. బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులు ఆపడం లేదంటూ ప్రజలు ఆరోపించారు. నాందేడ్-అఖోలా ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేసారు.

మల్లారెడ్డి కబ్జాలపై మళ్లీ హైడ్రా - లెక్కుందా?



హైదరాబాద్,హైదరాబాద్‌లోని చెరువుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు లక్ష్యంగా ఏర్పడిన హైడ్రా బీఆర్ఎస్ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కుటుంబ సభ్యులపై మరోసారి విరుచుకుపడింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పరిధిలోని ప్రసిద్ధ ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ , బఫర్ జోన్‌లను ఆక్రమించి నిర్మించిన గోడలను కూలగొట్టారు. మల్లారెడ్డి కుటుంబీకుల ఫామ్‌హౌస్ కాంపౌండ్ వాల్, ప్రవేశ ద్వారాలను హైడ్రా అధికారులు బుల్డోజర్లతో పూర్తిగా కూల్చివేశారు.ఫాక్స్ సాగర్ పునరుద్ధరణ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి రికార్డులు, మ్యాప్‌లను పరిశీలించిన అధికారుల బృందం విస్తుపోయే నిజాలను బయటపెట్టింది. చెరువు ఎఫ్‌టీఎల్ స్థలంలో దాదాపు 15 ఎకరాల మేర మట్టిని అక్రమంగా నింపి, ఎత్తు పెంచి అర కిలోమీటరు మేర భారీ కట్ట నిర్మించుకున్నట్లు తేలింది. ఈ కట్టను ఆనుకుని ఫామ్‌హౌస్‌కు రక్షణగా ఎత్తైన కాంపౌండ్ వాల్, ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. భారీ పోలీసు భద్రత నడుమ రంగంలోకి దిగిన అధికారులు ఈ అక్రమ కట్టడాలను నిమిషాల వ్యవధిలో ధ్వంసం చేశారు.కూల్చివేతల సమయంలో మల్లారెడ్డి అనుచరులు, స్థానిక ప్రతినిధులు కొంతమంది అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, హైడ్రా యంత్రాంగం వెనక్కి తగ్గలేదు. ప్రభుత్వం జారీ చేసిన శాటిలైట్ మ్యాప్‌లు, ఒరిజినల్ రెవెన్యూ రికార్డులను క్షేత్రస్థాయిలో చూపించి,చట్టప్రకారమే ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఎంతటి రాజకీయ హోదా ఉన్నవారైనా, మాజీ మంత్రులైనా సరే చెరువులను కబ్జా చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని అధికారులు తేల్చిచెప్పారు.ఫాక్స్ సాగర్‌కు ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని పునరుద్ధరించి, చెరువు పరివాహక ప్రాంతాన్ని ఆక్రమణదారుల నుంచి విముక్తి చేసే వరకు ఈ ప్రక్షాళన డ్రైవ్ కొనసాగుతుందని హైడ్రా అధికారులు ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో మల్లారెడ్డికి చెందిన చాలా ఆస్తుల విషయంలో వివాదాలు వచ్చాయి. కొన్నింటినీ కూల్చివేశారు. అయితే తర్వాత వెనక్కి తగ్గారు. మళ్లీ ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నారు.

టీటీడీకి కొత్త కమిటీ.. ముగ్గురు ఉన్నతాధికారులతో 'స్పెసిఫైడ్ అథారిటీ' ఏర్పాటు



తిరుమల, నవంబర్ 3, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి పదవీ కాలం ఇటీవల ముగియడంతో టీటీడీ రోజువారీ నిర్వహణ.. పరిపాలనా పనులు సాఫీగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా స్పెసిఫైడ్ అథారిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖ జీవో నెంబర్ 658 ద్వారా అధికారిక నియామకాలను ప్రభుత్వం ఖరారు చేయడం జరిగింది. టీటీడీ ధర్మకర్తల మండలికి ఉండే పూర్తి అధికారులు, బాధ్యతలను ఈ ప్రత్యేక అథారిటీకి అప్పగిస్తున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కమిటీలో ఉన్నతాధికారులు ఉంటారు. ఈ స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్‌గా టీటీడీ ఈవో, సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర నియమితులయ్యారు.తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి రెండేళ్ల పదవీ కాలం ఇటీవల ముగిసింది. తిరుమల చరిత్రలో ఇలాంటి స్పెసిఫైడ్ అథారిటీలు ఏర్పాటు కావడం ఇది మొదటిసారేమీ కాదు. గతంలోనూ పాలకమండలి పదవీకాలం ముగిసి కొత్త బోర్డు ఏర్పాటులో న్యాయపరమైన, సాంకేతిక అడ్డంకులు ఎదురైన సందర్భాల్లో ప్రభుత్వాలు అధికారులతో కూడిన ప్రత్యేక వ్యవస్థలను నడిపిన దాఖలాలు ఉన్నాయి. అయితే ఈసారి ఎన్నికల నియమావళి అడ్డంకిగా మారడం, రాజకీయ నియామకాలకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించని కారణంగా .. ప్రభుత్వానికి స్పెసిఫైడ్ అథారిటీని తెరపైకి తేవడం అనివార్యమైంది. అనుభవజ్ఞులైన ఉన్నతాధికారులకే పాలనా పగ్గాలు అప్పగించడం ద్వారా రాజకీయ వివాదాలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా వ్యవస్థను నడిపించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడం, కోడ్ ముగిసిన తర్వాతే పూర్తిస్థాయి టీటీడీ ట్రస్ట్ బోర్డు ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించే అవకాశం ఉంది. అప్పటివరకు తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించడం, రాబోయే రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం, నిధుల వినియోగంలో పారదర్శకతను కాపాడటం ఈ స్పెసిఫైడ్ అథారిటీ ముందున్న ప్రధాన బాధ్యతలుగా మారనున్నాయి. సీనియర్ అధికారుల ఆధ్వర్యంలో టీటీడీ సమర్థవంతంగా పనిచేస్తూ భక్తుల విశ్వాసానికి తగినట్లుగా నిర్ణయాలు తీసుకుంటుందని దేవదాయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. టీటీడీ రోజువారీ నిర్వహణ.. పరిపాలనా పనులు సాఫీగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా స్పెసిఫైడ్ అథారిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖ జీవో నెంబర్ 658 ద్వారా అధికారిక నియామకాలను ప్రభుత్వం ఖరారు చేసింది. టీటీడీ ధర్మకర్తల మండలికి ఉండే పూర్తి అధికారులు, బాధ్యతలను ఈ ప్రత్యేక అథారిటీకి అప్పగిస్తున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కమిటీలో ఉన్నతాధికారులు ఉండనున్నారు. ఈ స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్‌గా టీటీడీ ఈవో, సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర నియమితులయ్యారు.ఆయనతో పాటు అనుభవజ్ఞులైన మరో ఇద్దరి అధికారులు ఈ కమిటీలో ఉంటారు. ఈ ముగ్గురి టీమ్ శ్రీవారి ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాలు, బోర్డు వ్యవహారాలను పర్యవేక్షించడం జరుగుతుంది. కొత్త టీటీడీ ట్రస్ట్ బోర్డును పునర్వ్యవస్థీకరించే వరకు లేదా ఏడాది కాల పరిమితి పూర్తయ్యే వరకు ఈ స్పెసిఫైడ్ అథారిటీ అమల్లో ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. అలాగే సాధారణ టీటీడీ పాలకమండలికి ఉండే చట్టబద్ధమైన అన్ని అధికారాలు, విధివిధానాలు, నిర్ణయాధికారాలు ఈ కమిటీకి వర్తిస్తాయి. దీనివల్ల కొత్త బోర్డు ఏర్పాటులో జాప్యం జరిగినప్పటికీ భక్తుల సేవలు, శ్రీవారి నిత్యోత్సవాలు, పరిపాలనాపరమైన నిర్ణయాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుంది.అయితే టీటీడీకి ఇలా స్పెసిఫైడ్ అథారిటీ రావడం ఇదే తొలిసారి కాదు.. గతంలో అంటే 2010, 2021లో ఇలాంటి కమిటీలు ఏర్పాటయ్యాయి. 2010లో ఐఏఎస్ జె.సత్యనారాయణ సమక్షంలో, 2021లో అప్పటి ఈవో జవహర్ రెడ్డి చైర్మన్‌గా ప్రభుత్వాలు స్పెసిఫైడ్ అథారిటీని ఏర్పాటు చేశారు. బోర్డు లేని సమయంలో పాలన, పనులు, కార్యకలాపాల్లో ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకే అప్పట్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వంలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో కొత్త బోర్డు కూర్పునకు సమయం పట్టే ఛాన్స్ ఉంది. అందుకే పాలన సాఫీగా సాగేందుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఈ తాత్కాలిక ఏర్పాట్లు చేసింది.

ఎన్నికల రాష్ట్రాలలో భారీగా ఓట్ల కోత... విపక్షాలు గగ్గోలు



దేశంలో 2027 లో అయిదు రాష్ట్రాలలో అసెంబ్లీలకు ఎన్నికలు ఉన్నాయి. అక్కడ సర్ ప్రక్రియలో భాగంగా పెద్ద ఎత్తున ఓట్లు తగ్గిపోయాయి. పెద్ద రాష్ట్రం అయినా యూపీలో భారీ కోత పడితే ఉత్తరాఖండ్ గోవా, పంజాబ్, మణిపుర్ రాష్ట్రాలలో బాగా ఓట్లు తగ్గిపోయాయి. సర్ ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారు, డబుల్ ఓట్లు ఉన్న వారు, వలసలు బదిలీ అయి వెళ్ళిన వారు భోగస్ ఓట్లు తొలగిస్తున్నామని ఎన్నికల సంఘం చెబుతోంది. అయితే అర్హుల ఓట్లే కోత వేస్తున్నారు అని విపక్షాలు విమర్శిస్తున్నాయి. విపక్షాలు ఈ విధంగా ఆందోళనలు ఒక వైపు చేస్తూండగానే ఈ అయిదు రాష్ట్రాలలో సర్ ఎఫెక్ట్ బాగా పడి ఓట్లు తగ్గిపోయాయి.

పెద్ద ఎత్తున తగ్గింపు :

ఈ అయిదు రాష్ట్రాలలో చూస్తే సర్ ప్రక్రియకు ముందు 18.71 కోట్ల ఓటర్లు ఉన్నారు. అయితే సర్ తర్వాత 16.43 కోట్లకు ఓటర్ల సంఖ్య పడిపోయింది. ఇందులో పెద్ద దెబ్బ ఉత్తరప్రదేశ్ కే పడింది. అక్కడ 15.44 కోట్ల మంది ఓటర్లు ఉంటే సర్ ప్రక్రియ జరిగిన తరువాత 13.40 కోట్లకు ఆ సంఖ్య చేరింది. అయితే తుది జాబితా నాటికి మరో 84 లక్షల మందిని చేర్చారు అని చెబుతున్నారు. కానీ ఇంకా భారీగానే కోత పడింది అని సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఆరోపిస్తున్నారు. కోత పడిన ఓట్లు అన్నీ అర్హులవే అని ఆయన మండిపడుతున్నారు.

అక్కడ సైతం అలా :

అదే విధంగా పంజాబ్ లో ఓటర్ల సంఖ్య చూస్తే 2.15 కోట్ల మంది ఉంటే అది కాస్తా సర్ ముసాయిదా జాబితా వెల్లడి అయ్యాక 1.94 కోట్లకు పడిపోయింది. అయితే ఇక్కడ కూడా ముసాయిదాలో తొలగించిన 21 లక్షల మందిలో మూడవ వంతు తుది జాబితాలో చేర్చినా 15 లక్షల ఓట్లు లేవని అంటున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో చూస్తే 80 లక్షల ఓటర్లకు గానూ సర్ ప్రక్రియ తరువాత 71 లక్షలకు సంఖ్య పడిపోయింది. అయితే తుది జాబితాలో మరో లక్ష చేరి 72 లక్షల ఓటర్లుగా చూపించారు. అంటే ఇక్కడ ఎనిమిది లక్షల ఓట్లు తగ్గిపోయాయి అన్న మాట. మణిపూర్ లో ఓటర్ల సంఖ్య 0.209 కోట్ల నుంచి ముసాయిదాలో 0.193 కోట్లకు తగ్గి, తుది జాబితాలో 0.196కోట్లకు చేరుకుందని లెక్కలు చెబుతున్నాయి. ఇక్కడ 1.3 లక్షల మంది ఓటర్లను సర్ ప్రక్రియలో తొలగించారు అని అంటున్నారు. ఇందులో తుది జాబితాలో 17 శాతం చేర్చినా కూడా ఒక లక్షా పది వేలు తగ్గినట్లే అని అంటున్నారు. గోవాలో అయితే ఓటర్ల సంఖ్య 11.85 లక్షల నుంచి ముసాయిదా నాటికి 10.85 లక్షలకు తగ్గింది. ఇక తుది జాబితాలో ఓటర్ల సంఖ్య మరింతగా దిగజారి 10.58 లక్షలకు పడిపోవడం విశేషం.

స్పెషల్ సమ్మరీ రివిజన్ ద్వారా :

అయితే తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం 17 రాష్ట్రాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ కి అవకాశం ఇచ్చింది. ఆ విధంగా ఓటర్ల జాబితాలో లేని వారు తిరిగి నమోదు చేసుకునే అవకాశం ఈసీ కల్పించింది. దాంతో మరి కొంతమందికి చాన్స్ ఉండొచ్చు అని అంటున్నారు. అలాగే జనవరి 1వ తేదీ నాటికి లేదా అంతకంటే ముందు 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కూడా ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంది. అలా ఎంతో కొంత ఓట్ల సంఖ్య పెరుగుతుంది కానీ సర్ ఎఫెక్ట్ తో భారీగానే కోత పడింది అని అంటున్నారు.

విపక్షాలు ఆందోళన :

ఒక వైపు సర్ ప్రక్రియను రద్దు చేయాలని విపక్షాలు ఆందోళన చేస్తున్నా కూడా ఓట్ల తగ్గింపు అనేది జరుగుతోంది. ఇదంతా భోగస్ ఓట్లను తొలగించేందుకే అని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతున్నా అర్హుల ఓట్లే చోరీ అవుతున్నాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. మరి ఈ ఓట్ల తగ్గింపు తరువాత జరుగుతున్న అయిదు రాష్ట్రాల ఫలితాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.

Edited, Printed, Published & owned by KOTAGIRI CHANDRA SHEKAR, Published From, H.NO.5-7-163 PRAKASHAM BAZAR, NALGONDA TOWN, TELANGANA- 508 001, Printed at KOTAGIRI GRAPHICS & KOTAGIRI OFFSET PRINTER,